జగదీశ శతకము

13360



యుం

్రియు

ములు

బున

మాడుగుల గ్రామ నివాసు లగు

శ్యాడీ చిరంజీవ్యోప నామక సన్యాసి నారాయణ గారిచే

ర చి యిం పం బ డి

నియు, సనేమిర నాటకాది గ్రంథ కర్తయుఁ దత్కనిష్ఠ సోదరుఁడు నగు

వేంకటశాస్త్రిచేఁ బ్రకటింపంబడియె.



ముద్రితప్రతులు 2 000.

ముఖాసాదారులు, మదనమోహినీ నాటకకర్తలు నగువారగు

శ్రీ బాహుబలేంద్రుని సింహాద్రి రాయ బాబుగారి వలన

శ్రీ గౌరంగ ఆయుర్వేదీయ ముద్రాలయమునందు ముద్రింపంబడియె

కాకినాడ.

1924

(వెల రూ 0—1—6

పీఠిక.

ఇక్క విషయంబు జననీజనకుల కతిప్రేమాస్పదులగు చంద్రాంబ,
యను పుత్రికాద్వయ ముద్భవించిన పిమ్మట నాకును నాకన్న పెద్దయగు
నారాయణకును జ్యేష్ఠుండై 1879 వ సం॥న జనించి సకలసుగుణగణ గరిష్ఠుం
డై బాల్యము నతిక్రమించి లక్ష్మీదేవియను నర్థాంగినిబడసి 1901 వ సం॥న ప
ట్టాభిరామశాస్త్రి యను సుపుత్రునిఁగని తనకిరువదియైదు వత్సరముల ప్రా
బునఁ దండ్రిగారివద్దఁ జదివెడిపాఠకులఁ గాంచి యీర్ష్యవహించి స్వజాతీ
యుఁడొకని సహపాఠకునిఁగాఁ జేరఁదీసుకొని తదేకధ్యానంబుగా నాటుమ్మాసవ
తండ్రిగారివద్దనే వలయు గ్రంథంబులఁజదివికవితాసమర్థతఁ గలిగి ప్రప్రథమం
బిష్టదేవతాస్తవంబుకన్న నన్యంబప్రస్తుతముగా భావించి 1905 వ సం॥న నీశతక
ము రచియించి మఱియు ననేక విషయములనుగూర్చి చాటువులనువిరచించి యి
కెన్నియో రచింపంబూని కుమారుని గర్భాష్టమవర్షంబున నుపనయన విధిఁ
వించి యనుకూలవతియగు నిజధర్మపత్ని సురలోకముం జేరుట కెంతయువంతనొం
పిదపఁ జంద్రాంబ, స్వర్ణాంబలను కన్యాద్వయమును బరిణయంబై తదల్పకాలగ
నమమ్మందఱినిదుఃఖార్ణవంబునఁద్రోసి తాఁగీర్తిశేషుండగునంతఁ దత్పుత్రుఁ
సుగుణవతియగు కన్యామణిని బెండ్లాడి మాతాపితృ ఋణంబు నల్పకాలంబున
దీర్చుకొని తనపదునాలుగవ యేఁడునకుఁదాతగారివల్ల విద్యనభ్యసించి కవితా
వేశమును గలుగఁజేసుకొని నిజపత్నీప్రభృతుల దుఃఖాగ్నింద్రోసి 1915 వ సం॥న
తాఁగూడ జననీజనకులవద్దకేఁగెను. మఱికొంతలో నాద్వితీయసోదరియు 1918
వ సం॥న నాతండ్రిగారును మమ్ములవిడిచి స్వర్గస్థులయిరి, తద్దుఃఖంబుభరింపలేని-వ
దంబున నాద్వితీయ సోదరుండును 1920 వ సం॥న వారిచేజేరెను.

ఓహో! దైవవిధికి శబ్దార్థములుగూడ మారుచున్నవో యనునట్లు చిరంజీవి
సంజీవియనెడి నా భ్రాతృద్వయోపనామక పూర్ణార్థంబులుగూడ వ్యర్థంబులయి
వారాయల్పకాలములోనే సురపురింజేరి జ్యేష్ఠసోదరినినన్ను మిక్కిలి చిఱుతయగు
నాద్వితీయభ్రాతృపుత్ర, కళత్రములను నాజనని సహితముగాదుఃఖజలధిమగ్నులఁ
గావించిన నేఁటికాదుఃఖమును మరచి భ్రాతృభక్తిచేఁ బ్రేరేపింపంబడిన నేనీశత
కమును యథాశక్తిశోధనతో ముద్రింపించితిఁగాన దన్నామంబులీరూపకముగా
నాశ్యగృహంబుల నాచంద్రార్కముగా నుండఁబ్రార్థించువాఁడను.

15—5—1924,
స్థలము కాకినాడ.

త్యాడీ వేంకటశాస్త్రి,
అష్టావధాని.



శ్రీ జ గ న్నా థా య న మః.

జగదీశ శతకము



శ్రీమహిళా హృదయాంభోజ!ధామ చంద్రబింబ్రమ! కామ్య ♦ పత్రప్రియ! నీ
ప్రేమన్ స్తోత్రము శతకము సేవంబుల నొసఁగుచుండి ♦ శ్రీజగదీశా॥

క॥ వాహీంద్ర తాళున శకున్ బాహాంకుశ పాశముఖ్య ♦ భరితున కును దా
సోహం బని జేతు శతకము శ్రీహృచ్చోరా! ముకుంద ♦ శ్రీజగదీశా॥

క॥ అంచితమై దనరారు వి రించి శతకముల నను హస్త ♦ పద్మంబుల దీ
పించంగ వెలయుచు నున్న వి రించిసతికి నతులం జేతు ♦ శ్రీజగదీశా॥

క॥ గుణవంతుని జనకుండను నగుచా నరుఁడగు ష్ట్రాభిరామ ♦ కవివర్యున కేఁ
గరమొలయఁగ శతకమును జే సిరహి నొసంగదను గొనుము ♦ శ్రీజగదీశా॥

క॥ గోపీజన హృచ్చోరా! పాప వహన ఘనకుఠార ♦ పటురణశూరా!
నీపాదసేవఁ జేసెద శ్రీపతి! నను బ్రోవుమయ్య ♦ శ్రీజగదీశా॥

క॥ శ్రీమహిత కందశతకము కామితఫలద! నీకుఁ ♦ గానుకనివ్వం
గామదిని నిశ్చయించితి సేమంబుగఁ గొనుముదీని ♦ శ్రీజగదీశా॥

క॥ ఆశాపతి తతివినుతా! కాశాధిప శయన! కలుష ♦ కానన దహనా!
నాశీకృత రిపుసంఘా! శ్రీశా! నుతమానివార ♦ శ్రీజగదీశా॥

క॥ నీలాంబుద నిభ దేహా! పాలితవర దివిజ! సర్వ ♦ పాపవిదూరా!
లీలామానుష విగ్రహ! శీలాధిక! గుణగణాఢ్య ♦ శ్రీజగదీశా॥

క॥ కంధరసమ వరగాత్రా! బంధురిపు మిత్ర! భాస్క ♦ రాబ్జిజనేత్రా!
సింధుర పుంగవ రక్షక! సింధుజ హృదయాబ్జభృంగ ♦ శ్రీజగదీశా॥

క॥ మందరధర! మునివందిత! సుందర పాదాంబుజాత ♦ సుత్రామనుతా!
కందర్పజనక! బ్రోవుము చిందము చేఁబూనినట్టి ♦ శ్రీజగదీశా॥

క॥ సంగరజిత రిపుసంఘా! యంగజగురు! కంసహరణ ♦ యంబుధిశయనా!
భృంగనిభ చికురశౌరీ! లింగసఖ! సురాదివినుత ♦ శ్రీజగదీశా॥

జగదీశ శతకము

ఏలాపలు మాటలు, నీ పాలంబడి నీదుపాద ♦ పద్మము లెపుడున్
జాలంగఁ గొల్తును గావు, కు। చేలాదర! సుగుణజాల ♦ శ్రీజగదీశా॥ 40

భారమునీదే యంచును। నేరములను గావుమంచు ♦ నిరతము వేఁడన్
గారణమేమో కానవు? చేరంగా కనిసి వేగ ♦ శ్రీజగదీశా॥ 41

భాషలిఁ కేలా? ... దోషములను జేసినాఁడ ♦ దొలఁగింపుచు సం
తోషిగ నేలుమునన్నో। శేషశయన! పద్మనయన ♦ శ్రీజగదీశా॥ 42

క॥ తాపకర... పద్మంబులు। భావమున న్నిలుపఁదగిన ♦ ప్రజ్ఞ నొసఁగినన్
గావుము వేగమెనుతసు। త్సేనకజన కల్పభూజ ♦ శ్రీజగదీశా॥ 43

క॥ కోవిదజన నుతపాదా! భూవర! జగదీశ ♦ పుణ్యచరిత్రా!
పావక సమతేజా! యో। సేవకమందార! గావు ♦ శ్రీజగదీశా॥ 44

క॥ సింధునిషంగ ప్రియసఖ; బంధురబల కంసముఖను ♦ సర్వోపహారా।
గంధవహ తనుజవినుతా! సింధుర రక్షకజతు ♦ శ్రీజగదీశా॥

క॥ ఘాతిత దుష్కృతస! నా। పాతకములఁ బాపికరముఁ ♦ బాలింపకనీ
ఖ్యాతికి నన్వర్థతయే। సీతాధవ! సురగణేశ ♦ శ్రీజగదీశా॥ 46

క॥ ఖ్యాతా! సదమల గుణసం। ఘాతా! పూతా! విలాస ♦ కరుణోపేతా!
చేతనని నిన్నునమ్మితి। శ్రీ...నాథ! గావు ♦ శ్రీజగదీశా॥ 47

క॥ మురహర! భవహర! ... సముద్ర ♦ దండితకుజనా!
పురహరసఖ! ... ప్రోవుమన్న శ్రీజగదీశా॥ 48

క॥ శ్రీకాంతా! ప్రియమానా! శ్రీకాంతాద్యదిదేవ ♦ సేవితచరణా!
శ్రీకాంతివిజిత భాస్కర! శ్రీకాంతుఁడ నొసఁగిగావు ♦ శ్రీజగదీశా॥ 49

క॥ పతిభక్తిలేని వనితయు। శ్రుతిహీనత నొప్పుభూసు ♦ రుండును వరభూ
పతిలేని యట్టిరాష్ట్రము। క్షితినింద్యం బగుచుమండు ♦ శ్రీజగదీశా॥ 50

క॥ దీపంబులేని గృహము, నీ। శోభనిలేనట్టి రాత్రి ♦ సంగరమునబల్
కోపంబులేని శూరుఁడు। శ్రీపాల! శోభఁగనునె ♦ శ్రీజగదీశా॥ 51

క॥ హాటకము లేనిపేటిక। కాటుకలేనట్టి బోఁటి ♦ ...ంగ...యున్
నీటుఁగల లిపియొసర్చని। చీటియుఁ గన వేఁడుకగునె ♦ శ్రీజగదీశా॥ 52

క్షమలేని తపముమేల్పు। ప్రేమలేక రాయె భూషణములు ♦ ధరియించుటయున్
ప్రేమిలేని రతియుశకరమే। లిమిఁజేయునె యొంచిచూడ ♦ శ్రీజగదీశా॥ 53

జగదీశ శతకము

జితంబివ్వని కొలువును। మాతృక లేనట్టి శిశువు ♦ మహిఁ బ్రతుకుటయున్
పాతకి యధిపతియైనను। జేతో ముద మొదవ దెపుడు ♦ శ్రీజగదీశా॥ 5

నీనామోచ్చారణచే। నానావిధ దోషములును ♦ నాశనమౌటన్
గానరు మతిహీనులు సుకు। లీనులమని గర్వమంది ♦ శ్రీజగదీశా॥ 55

మణులను గూర్పని కనకముఁ। గనకంబునఁ గూర్పనట్టి ♦ ఘనమణిగణమున్
మనమున కింపొదవవు గద। చెనఁటుల గర్వంబడంచు ♦ శ్రీజగదీశా॥ 56

మతిసమాన శూన్యపండిత। తతి గర్వపురాజసమితి ♦ దలఁప సభోఘల్
నుతిగనని జన్మలోచను। క్షితికెంతయు బరువుగాదె ♦ శ్రీజగదీశా॥ 57

కులధర్మము దిగనాడుచు। ఖలజాతులఁ గూడినీచ ♦ కార్యములందున్
మెలఁగెడి తుచ్ఛులఁజూడ న। చేలస్థానంబుగను ♦ శ్రీజగదీశా॥ 58

ధనలోభాత్మత దుర్గుణు। లనుజేరి చిరాప్తబంధు ♦ లను జెడి ధనినిన్
వినయ విహీనతఁ దిరిగెడి। చెనఁటులు శిక్షింపనీవె ♦ శ్రీజగదీశా॥ 59

దురితోపేత గుణంబులఁ। బరకాంతలఁ బొందునట్టి ♦ పాపులతోఁగల్
పరపురుషు లందుఁదిరుగక। చిరకీర్తిని బొందఁగలరె ♦ శ్రీజగదీశా॥ 60

అరసికజన సంభాషణ। మరసిక జనులందుఁగవిత ♦ మరియుఁగ మహిపై
నరసిక సుందర సమమౌ। చిరకీర్తినిఁ బాపఁగాదె ♦ శ్రీజగదీశా॥ 61

నీసామర్థ్యము దెలియఁగ। నా నాంబశివునకుఁ దప్ప ♦ నలవిగాదు తెలియన్
దాసీకృత భూతేశా! శ్రీసతియుత! గావు నన్ను ♦ శ్రీజగదీశా॥ 62

నీరంబులేని కూపము। నీరజములు లేని కొలను ♦ నెఱలేని కుటిల్
సారము జెందవు ధృతకృత! నీరధిజాగజ! ముకుంద ♦ శ్రీజగదీశా॥ 6

దాతలు లేని పురంబును। నీతిరహితుఁడైన జనుఁడు ♦ నీచపుఁ బనియున్
ఖ్యాతింబొందక యుండును। జేతోజాతారిమిత్ర ♦ శ్రీజగదీశా॥ 6

పండని కేదారంబును। భండనమునఁ బారిపోవు ♦ భటులును భువిపై
నుండిన నిష్ఫలము గాఁగద। చెండంబడు రిపులఁగల్గు ♦ శ్రీజగదీశా॥ 65

శ్రితరక్షా! విజితాక్షా! యతిరక్షా! నిఖిలదుర్గ ♦ నాటవినవానా!
మితభాషా! వశవేషా! భృతతోషా! రత్నభూష ♦ శ్రీజగదీశా॥

శ్రీరమణీ యుతవక్షా! భూరమణీరమణ! సర్వ ♦ భూతహితసతా!
గారామున నను వేగమె। చేరఁదిగిచి గావుమయ్య ♦ శ్రీజగదీశా॥

జగదీశ శతకము

[illegible] వంతంబైన కటాక్షం। బుంచుచు ననుఁ జేరదీసి ♦ రోమముటకును వీ
క్షించినఁ గనఁబడరిఁక ర। క్షించనుధర నీవెదిక్కు ♦ శ్రీజగదీశా॥

నీవాఁడ ననుచు నన్నుం। గావుమనుచు వేడుకొంటి ♦ కలుషాపహరా
గావంగదె రక్షితసు। గ్రీవా! నను వేగదయను ♦ శ్రీజగదీశా॥

భూవలయాధీశా! నే। నీవలనఁ దరించిచాల ♦ నెగడఁగ నుంటిన్
గావఁగఁ బూనుము హీని। సేవల మాత్రంబు జేతు ♦ శ్రీజగదీశా॥

[illegible] స్తుతితముని పాదంబులు। మతినిడి నే వేఁడుకొలుఁగ ♦ మాధీశా! మా।
పతిపగుట నెఱుఁగుదునక్ష గాం। క్షితములఁ జేకూర్చిగావు ♦ శ్రీజగదీశా॥

క॥ సన్నుతచరితా! నీపద। సన్నుతులను జేయుచెలుఁగ ♦ సంతతదయనా
విన్నపముల వినిచేర్పుము। చెన్నుగ నీకరికివేగ ♦ శ్రీజగదీశా॥

క॥ ప్రేమరవంతయునాపై। రా, మసలుచుఁ జాలఁ గావ ♦ రావిదితగునా?
కామజనక! వరదా! శా। ఖేశా! మదభీష్టములఁ దీర్పు ♦ శ్రీజగదీశా॥

క॥ బాగుగ నిను సేవించుట। నేఁగానను నన్నుఁగావ ♦ నేర్పర నయ్యుక్
వేగము గావను తగునా? శ్రీగరుడధ్వజ! మురారి ♦ శ్రీజగదీశా॥

క॥ ఘాతుకజన హారణా! నా। పాతకములఁ బాపి నన్ను ♦ బహుకృపతోఁ జన్
గాతువటంచును వేడితి। శ్రీతరుణీలోలచిత్త ♦ శ్రీజగదీశా॥

క॥ నీతుల్యమైన దైవము। నాతుల్యంబైన పాపి ♦ నరసఖ! లేరీ
చాతుర్దశ భువనంబుల, ప్రేతాంతఃకరణ హారణ ♦ శ్రీజగదీశా॥

॥ నయముగఁ గావుము నన్నో, భయహార! కృష్ణా! ముకుంద ♦ పావనచరిత
నయవేద్య! సవ్యసాచి, ప్రియకర! కరుణాసముద్ర ♦ శ్రీజగదీశా॥

॥ రాజసమ యశోవర! స, ద్రాజానన! భక్తశరద ♦ రాజితకాంతీ!
గోజనుత చరిత! సన్ని, రజాతదళాక్షు! గావు ♦ శ్రీజగదీశా॥

॥ నీశరణఁ జెందకున్న ను, మేశసఖా! గాచువార ♦ లేరిభువి ల
క్ష్మీశా! గావుము వారధా, త్రిశతయజ్ఞాదిసేవ్య ♦ శ్రీజగదీశా॥

॥ అక్షయరూపా! సత్కృప, వీక్షిత భక్తౌఘ! వరద ♦ పక్షిధ్వజ! సితప
ద్మాక్షా! నతవత్సా! బహు, శిక్షితరిపులోక! బ్రోవు ♦ శ్రీజగదీశా॥

[illegible] పరాధిని గావుమనచు, నెమ్మెంచక నీదుచరణ ♦ నీరజవిలస
[illegible] మెఱుఁగని మూఢుఁబక్షిపతిధ్వజ! గావలేదె ♦ శ్రీజగదీశా॥

జగదీశ శతకము

భీకరతర రిపుహరణా! పాకారి నుతాత్మ పాద ♦ పంకజ విలసత్
కాకుత్స్థ కులజ! వరద, శ్రీకర కాత్యాయన! గావు ♦ శ్రీజగదీశా॥
శ్రీకామినీ మనోహర! పాకారినుత ప్రభావ ♦ భవభయహార! దా
సీకృత పత్నీకృత గా, రీకాంతా! నన్నుఁగావు ♦ శ్రీజగదీశా॥
మిత్రునిగ వానరునిఁగొని, శత్రుండు రావణుని వేగ ♦ సాధించితివౌ
సుత్రామ వినుత! రఘువర! చిత్రముగద నీదుచర్య ♦ శ్రీజగదీశా॥
పతితులఁ బ్రోచుటఁగద నీ, కతులితనుగు పతితపావ ♦ నాఖ్యజెలంగెన్
అతివిశ్రుత తాటకియుగ హా, సితసితనీరజ! ముకుంద ♦ శ్రీజగదీశా॥
శ్రీకమల జాండగర్భ! శ్రీకలిత సువక్ష! వైరి ♦ శిక్షణదక్షా!
చేకొనిగావుము నన్నుఁజ, క్రీ! కరిరాట్పక్ష! వరద ♦ శ్రీజగదీశా॥
సోమకుఁడు నిగమములఁ గొన, నామనుజాశనునిఁజంపి ♦ యావేదంబుల్
శ్రీమీనమూర్తి వౌచును, క్షేమంబుగ నజునికీవె ♦ శ్రీజగదీశా॥
భీకరు లసురులు సురలును, బాగ్రశట మందరముతోడ ♦ వనధిని దరువన్
జేకొని దానిఁ హించిన, శ్రీకూర్మము నీవెకావె ♦ శ్రీజగదీశా॥
కాంచన నేత్రుఁడు భూమిని, గొంచుఁజనన్ గిటిగ వానిఁ ♦ గూలిచియి
వ్రంచవె యొప్పటివలె నీ, రేజాయత నేత్రయుగళ ♦ శ్రీజగదీశా॥
పరసుతుఁ బ్రహ్లాదుని ము, ష్కరుఁడయి హింసించు హేమ ♦ కసిపునిద్రుం
పరబాలునిఁ గావను నీ, స్థిర నరసింహాంశ వైతి ♦ శ్రీజగదీశా॥
ఆరయ నడుగులుమూఁడో, ధారుణి బలినడుగుకొనఁగఁ ♦ దగవటుఁడవ
వేరిబలి న్నట్టిసునా, శీసునకిచ్చితివి జగము ♦ శ్రీజగదీశా॥
[illegible]రత శత్రులఁ దునుముచు, ధారుణిఁ దనరితివి మిగులఁ ♦ దనుజిత శర
ప్వరా! శ్రీకృష్ణాగ్రజ! శిరియస న్నుడువఁబడెడి ♦ శ్రీజగదీశా॥
[illegible]మి ముయ్యేడుమారులు, భూమీశులఁ దునిమి రుధిర ♦ పుందర్పణలక్ష
యంబుగఁ బితృతృప్తి, శ్రీమీఱిన పరశురామ ♦ శ్రీజగదీశా॥
[illegible]రిన దశరథరాజుకు, గార[illegible] సుతుండవగుచుఁ ♦ గడు దర్పమునన్
[illegible]రుణి రావణుఁదునిమిన, [illegible]ముఁడ వీవుగాదె ♦ శ్రీజగదీశా॥
[illegible]ద్దనఁ బురత్రయాసురు, [illegible]ద్దియల పతివ్రతాత్వ ♦ ములఁ జెరచినయ్యా!

జగదీశ శతకము

క॥ పతితులఁ బ్రోచుటకై తా, నతిదారుణ ఖడ్గమూని ♦ యశ్వముపై సు
స్థితుఁడై జనియెడు కలికా, కృతిఁ బూనిన దేవదేవ ♦ శ్రీజగదీశా॥

క॥ ఆశాపాశము లెల్లను, నాశముగాఁ గోసివేగ ♦ నను దయతో డక్ష
మేశా! రక్షింపుము, ధా, త్రీశంకరముఖ్యనుత్య ♦ శ్రీజగదీశా॥

క॥ నారాయణ! దామోదర! శారదపారద శశాంక ♦ సన్నిభకీర్తీ!
ఘోరారిహరణ హాతవా, లీ! రాఘవ! గావు వేగ ♦ శ్రీజగదీశా॥

క॥ కుతుకముతో డుత నినునా, మతిలోఁ దలఁచుటయెగాని ♦ మఱియేమెఱుఁ
సతతముఁ గావుము నన్నునా, శ్రితపక్షా! పంకజాక్ష ♦ శ్రీజగదీశా॥

క॥ అద్వైతు లెపుడు నినుపా, సద్వయములు మోడ్చి గొల్చు ♦ నిరతంబును
తద్వంద్వంబులు గిరులును, రిద్వారములు నీవెయంచు ♦ శ్రీజగదీశా॥

క॥ ఎంతనిను సన్నుతించినఁ బంతమ? నాపైని నీకుఁ ♦ బరమాత్మా! హరే!
కంతుజనక! నీమనమునఁ జింతింపవె యించుకంత ♦ శ్రీజగదీశా॥

క॥ నాదంట విడువకంటిన్, గాదంటిన్ గావకున్నఁ ♦ గడుభ్రామికముల్
బోదంటి నితరగతి యిఁక, లేదంటిన్ గావుమంటి ♦ శ్రీజగదీశా॥

క॥ కుండలకాంతి విరాజిత, గండస్థల! పండితప్ర ♦ కాండాదర! నీ,
దండను సన్నిడి గావవె, రెండవదైవంబు నెఱుఁగ ♦ శ్రీజగదీశా॥

క॥ రవ్వలు సేయక విడనో, మవ్వపు సౌవర్ణచేల ♦ మర్యాదగ నన్
తివ్వనఁ గావక యున్నం, జివ్వన రక్షించు నెవరు? ♦ శ్రీజగదీశా॥

క॥ క్షితి శాండిల్యసగోత్రుం, డతులిత పట్టాభిరామ ♦ హర్యక్షుఁడు ద
త్సతిసీతమ యందురువా, రితనయులం దగ్రజుండ ♦ శ్రీజగదీశా॥

క॥ శాండిల్యవంశ కమలా, ర్కుండగు పట్టాభిరామ ♦ కోవిదభోగా
ఖండలుఁడగు మజ్జనకుని, రెండవ నినుఁగాఁ దలంతు ♦ శ్రీజగదీశా॥

క॥ భావమున నీపదంబులు, నేవీక్షక నిల్పి శతక ♦ మిది జేసితిఁ గో
మ్మో పవనజ సునయన! చిరం, జీవియనెడు పేరువాఁడ ♦ శ్రీజగదీశా॥

క॥ పొందుగ వరవిద్వత్కవి, మందిరముల శతకమబ్జ ♦ మార్తాండముగా
నందాత్మా! యుండఁగాఁ బూ, ర్తిం దయఁ గలిగి జేయు ♦ శ్రీజగదీశా॥

సమాప్తము

